శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## నెమలి వాహనంపైన
## శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వరస్వామి గ్రామోత్సవం



**బుచ్చి జులై 30 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వరస్వామి వారి భక్తులకు దర్శనమిచ్చారు. ఆడికృతి సందర్భంగా స్వామి సుబ్రమణ్యేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చారు.స్వామి వారిని సుగంధ పరిమళ పుష్పాలతో అలంకరించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా నెల్లూరు చెందిన దేగపూడి మల్లికార్జునరెడ్డి దంపతులు, రాజంపేట వాస్తవ్యులు చిట్టుమూరు వెంకటరెడ్డి దంపతులు వ్యవహారించారు. ఉభయ కర్తలను ఆలయ ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులురెడ్డి శేషవస్త్రముతో సత్కరించి వారికి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా అర్చకులు ఆడికృతి యొక్క విశిష్టత తెలియజేశారు.ఆడికృతి ఆషాడమాసం చివరిలో వస్తుందని, ఈ రోజు సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని నాగదోషం ఉన్న వారు, సంతానం లేని వారు, వివాహం కాని వారు దర్శించుకుంటే వారి కోర్కెలు తీరుతాయని చెప్పారు. ఈకార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గోని స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## కన్నులపండుగగా శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి కళ్యాణం



**బుచ్చి జులై 30 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్న వాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో నిత్య కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.శ్రీమల్లికార్జు నస్వా మిని, ఉభయదేవేరులను కళ్యాణ వేదికపైన ఉంచి అర్చకులు వేద మంత్రోచ్చరణ నడుమ స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ముత్యాల తలంబ్రాలు,మంగళవాయిద్యాల నడుమ జరిగిన స్వామి వారి కళ్యాణానికి ఉభయకర్తలుగా ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా చిట్టుమూరు వెంకురెడ్డి దంపతులు,కుటుంబసభ్యులు వ్యవహారించారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## మాజీ జొన్నవాడ ఆలయ ఇవోలు సస్పెండ్

**బుచ్చి జులై 30 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో గతంలో ఇఒలుగా పనిచేసిన డబ్బుగుంట వెంకటేశ్వర్లు,విరుపార్ముల గిరికృష్ణాను సస్పెండ్ చేస్తు దేవాదాయశాఖ కమీషనర్ సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. నిదులు దుర్వినియోగం అభియోగంపై వీరిద్దర్ని సస్పెండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. సమాచారం లేకుండా హెడ్ క్వార్టర్సు వదలి వెళ్ల కూడదని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అదికారులు తెలియజేశారు.

## పెంచలకోన మలుపు వద్ద సిమెంట్ లారీ బోల్తా



**పెంచలకోన(రాపూరు), జూలై30ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనకు సమీపంలోని జాతియ రహదారి 565పై వద్ద వున్న మలుపు వద్దమంగళవారం తెల్లవారుజామున సిమెంట్ లారీ బోల్తా పడింది. కడప జిల్లా నుండి భారతీ సిమెంట్ లోడుతోతిరుపతి జిల్లా నాయుడుపేటకు వెలుతున్న లారీ అదుపు తప్పి బోల్తా పడటంతో డ్రైవర్ నాగేంద్ర సిమెంటు బస్తాల మాటున క్యాభిన్‌లో ఇరుక్కుపోయాడు. సమాచారం అందుకున్న రాపూరు ఎస్ఐ మాల్యాద్రి,108 సిబ్బందిప్రభాకర్,మణికంఠ సంఘటనా స్ధలానికి చేరుకోని అతి కష్టంపై డ్రైవర్‌ను క్యాబిన్ నుండి బయటకు తీసి చికిత్స నిమిత్తం రాపూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో సిమెంట్ లారీ నుజ్జు,నుజ్జు అయ్యింది.
ఈ మేరకు కేసు నమెదు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.
జాతియ రహదారిపై కానరాని భద్రత ఏర్పాట్లు జాతియ రహదారిపై ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను కాపాడేందుకు వుండాల్సిన అంబులెన్స్‌లు,ప్రమాదంలో దెబ్బతిన్న వాహనాలను పక్కకు తీసేందుకు క్రేన్‌లు వుండాల్సివుండగా జాతియ రహదారి 565పైఇటువంటి ఏర్పాట్లు ఎమి లేకపోవడం విశేషం. దీంతో పాటు ప్రధానంగా రాపూరులోని రహదారి సైతం అక్రమణలకుగురై వాహనదారులు రాకపోకలకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఖచ్చితంగా టోల్ రుసుము వసూళు చేసేఎన్‌హెచ్ అధికారులు రోడ్డు అక్రమణలు తోలగించడంగాని భద్రతా చర్యలు చేపట్టడం లేదని విమర్శలు వున్నాయి.

## మిడ్డే మీల్స్‌కు డొక్కా సీతమ్మ పేరు పెట్టడం అభినందనీయం



**చేజర్ల జులై 30 ప్రభాతవార్త** ప్రభుత్వ పాఠశాలలో మధ్యహ్నా బోజనం పధకానికి స్ఫూర్తి ప్రదా త అన్నపూర్ణ కు డొక్కా సీతమ్మ పేరు పెట్టడం హర్షనీయమని చేజ ర్ల మండలంలోని మడపల్లి గ్రా మానికి చెందిన టిడిపి యూత్ నా యకులు ముళ్లపాటి హర్షీ చౌదరి తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు ,డిప్యూటి సిఎం పవన్ కళ్యాణల స్ఫూర్తితో మధ్యహ్నా బోజనం పధకానికి డొక్క సీతమ్మ పేరు పెట్టడం అభినందనీయమని అన్నారు. వారికి అభినంద నలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాలలో విద్యార్ధులకు మధ్యహ్నా బోజనం స్వీట్లు పం పిణి చేశారు. విద్యార్ధులకు పౌష్టి కాహారం అం దించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయు లు,యువనా యకులు శ్రీనాద్, బిజెవైఎం నాయకులు శివారెడ్డి, వినయ్, వెంకటకృష్ణా,బానుప్రకాష్, తదితరులు పాల్గోన్నారు.

## అక్రమ కట్టడాలను అడ్డుకున్న కమిషనర్



**బుచ్చి జులై 30 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ పరిధిలోని రామకృష్ణా నగర్ నందు పంచాయితీ స్థలంలో అక్రమ కట్టడాలను కమీషనర్ రమణబాబు అడ్డుకున్నారు .బుచ్చిరెడ్డిపాళెం అంబేద్కర్‌భవనం ఎదురుగా ఉన్న పాత గ్రామ పంచాయి తీ భవన నిర్మాణం పనులు నిలిచిపోయి అక్కడ పిచ్చి మొక్కలు, గడ్డి విపరీతంగా ఉండడంతో పారిశుధ్య, సిబ్బందిచే తొలగించడం జరిగింది. బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ పరిధిలోని బాలికల హైస్కూల్ సందర్శించి అక్కడ మరుగుదొడ్ల నుండి వెళ్లే నీరు పారుదల డ్రైనేజి నిర్మాణం కొరకు , ప్రహరి నిర్మాణం కొరకు పరిశీలించడం జరిగిందని కమీషనర్ తెలిపారు. బుచ్చి సిహెచ్‌సిని డాక్టర్ పద్మజతో కలిసి హాస్పటల్లోని వార్డు నందు పరిశీలించి అక్కడ ప్రస్తుతం ఉన్న రోగులను ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా బుచ్చిరెడ్డిపాళెంలోని నగర పంచాయితీ పరిధిలోని 20 వార్డులలో ప్రతి రోజు డోర్‌టుడోర్ చెత్త సేకరణ కాలానుగుణ వ్యాదులపై ప్రత్యేక పారిశుద్యం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## ఫోర్జరీ కేసులో మొదటి అరెస్టు

**నెల్లూరు క్రైం, జులై 30, ప్రభాతవార్త** నెల్లూరు నగర పూర్వ కమిషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన కేసులో పోలీసుల దర్యాప్తు వేగం పుంజుకుంది. ఈ కేసుకు సంబంధించి తొలి అరెస్టు జరిగింది. నగర మేయర్ స్రవంతి భర్త జయవర్ధన్ వ్యక్తిగత సహాయకుడు శివకృష్ణను కేసు దర్యాప్తు అధికారి నగర డిఎస్‌పి శ్రీనివాసులు రెడ్డి మంగళవారం అరెస్టు చేశారు. నిందితుడిని కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించారు. మిగతా నిందితులను పట్టుకునేందుకు కూడా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, త్వరలో పట్టుకుంటామని డిఎస్‌పి తెలిపారు.

## కలెక్టర్‌ని కలిసిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు అర్బన్, జులై 30, ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ ఆనందని కలిసిన వైసిపి జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్చం అందజేశారు.కలె క్టర్‌తో పలుజిల్లా సమస్యలపై చర్చించారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్ర శేఖర్‌రెడ్డి,ఎమ్మెలల్సీ మేరిగా మురళీధర్,ఖలీల్ అహ్మద్‌కలిసి పుష్పగుచ్చం అందజేశారు .

# లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్లు



**ఆగస్టు 1న పింఛన్ల పంపిణీ**
**తొలి రోజే 99 శాతం లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు**
**జిల్లాలో 3.13.784 మందిరి రూ. 132.58 కోట్లు పంపిణీ**
**లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్లు**
**జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్**

**నెల్లూరు అర్బన్, జులై 30, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న రూ. 4 వేలు పింఛన్‌ను లాంఛనంగా 1వ తేదినే అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ తెలిపారు. పింఛన్ల పంపిణీని కేవలం రెండు రోజుల్లోనే నూరు శాతం అందించేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసిందని, ఈ మేరకు సంబంధిత అధికారులందరికీ పింఛన్ల పంపిణీపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఆగస్టు 1వ తేదిన ఉదయం 6 గంటల నుంచి అధికారులు పింఛన్ల పంపిణీని ప్రారంభించనున్నామని, తొలి రోజే 99 శాతం ఫించన్లను లబ్ధిదారులకు అందించాలని ఆదేశాలిచ్చామని చెప్పారు. ఈ నెల 31వ తేదినే బ్యాంకుల నుంచి పింఛన్ డబ్బులను డ్రా చేసుకుని ఆయా సచివాలయాల వారీగా పంపిణీకి సిద్ధం చేసుకోవాలన్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న పింఛన్ లబ్ధిదారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి 1వ తేదిన ఇంటి వద్ద అందుబాటులో వుండాలని తెలిపారు. ప్రభుత్వ అధికారులే నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్లను అందిస్తారని ఆగస్టు 1,2వ తేదీల్లోగా ఎట్టిపరిస్థితిల్లో నూటికి నూరు శాతం పింఛన్లను అందించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

**జిల్లాలో 3.13.784 మందికి రూ. 132.58 కోట్లు పంపిణీ : డిఆర్‌డిఏ పిడి సాంబశివారెడ్డి**

జిల్లాలో ఆగస్టు 1వ తేదిన 313784 మంది పలు రకాల పింఛన్ లబ్ధిదారులకు చెల్లించేందుకు రూ. 132.58 కోట్లను ప్రభుత్వం కేటాయించినట్లు డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి తెలిపారు. పింఛన్ల పంపిణీకి జిల్లా వ్యాప్తంగా 6994 మంది సిబ్బందిని క్లస్టర్ల వారీగా మ్యాపింగ్ చేశామని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు గతంలో రూ. 3 వేలు చెల్లిస్తుండగా, ప్రస్తుతం రూ. వెయ్యి పెంచి రూ. 4 వేలు అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే వికలాంగులకు గతంలో రూ. 3 వేలు చెల్లిస్తుండగా ప్రస్తుతం రూ. 6 వేలు, రూ. 5 వేలు చెల్లిస్తున్న కిడ్నీ డయాలసిస్, గుండె, లివర వ్యాధిరోగులకు రూ. 10 వేలు, రూ.5వేలు అందుకుంటున్న దీర్ఘకాలంగా అవయావలు పనిచేయక మంచానికి పరిమితమైన వికలాంగులకు ఏకంగా రూ. 15 వేలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. సుమారు 168327 మంది వృద్ధులు, 74062 మంది వితంతువులు, 33040 మంది వికలాంగులు,సుమారు 865వరకు దీర్ఘకాలికంగా మంచానికి పరిమితమైన వికలాంగులకు పెంచిన పింఛన్ల పెంపు వల్ల ప్రయోజనం చేకూరిందని పిడి చెప్పారు.

# ఏపీలో ఎన్ని ఎఫ్‌పీవోలు ఏర్పాటవుతున్నాయి..?

**లోక్ సభలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్న**
**సమాధానమిచ్చిన కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి**



**నెల్లూరు రూరల్, జులై 30, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్ని ఎఫ్‌పివోలు ఏర్పాటు చేస్తున్నారో తెలియజేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లోక్‌సభలో ప్రశ్నించారు. ఎఫ్‌పివోల లక్ష్యాలు, కొత్తగా 10000 ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్లను కేంద్రం ఏర్పాటు చేయబోతోందా అన్న వివరాలు ఆరా తీశారు. ఇందులో ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు జిల్లాలో ఏర్పాటు చేయబోయే ఎఫ్‌పీవోలు ఎన్నని ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి రామ్‌నాథ్ ఠాకుర్ లిఖిత పూర్వకంగా సమాధానమిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ద్వారా 10 వేల ఎఫ్‌పివోలు ఏర్పాటు చేసేందుకు ఫార్మేషన్ అండ్ ప్రమోషన్ ఆఫ్ 10000 ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. శక్తివంతమైన స్ధిర ఆదాయ ఆధారిత వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి, మొత్తం సామాజిక ఆర్థిక అభివృద్ధి, వ్యసాయ వర్గాల శ్రేయస్సు కోసం ఎఫ్‌పిఓలు ఉపయోగపడతాయన్నారు. సమర్ధవంతమైన, స్థిరమైన వనరులతో ఉత్పాదకతను మెరుగుపరచడం, వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడం ద్వారా అధిక రాబడిని పొందడం వంటివి ఎఫ్‌పివోల లక్ష్యాలని చెప్పారు. అలాగే ఇన్‌పుట్‌లు, ఉత్పత్తి, ప్రాసెసింగ్, విలువ జోడింపు, మార్కెట్ లింకేజీలు, క్రెడిట్ లింకేజీలు, సాంకేతిక వినియోగం మొదలైన అన్ని విషయాల్లో సహకారం అందిస్తాయని చెప్పారు.

# అమ్మవారి ఆలయంపై రాజకీయాలు తగదు



**నెల్లూరు,జులై30 ప్రభాతవార్త-విద్య** శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారిపై రాజకీయాలు చేయటం సరైన పద్దతి కాదని ఆలయ గౌరవాధ్యక్షులు ముక్కాల ద్వారకానాధ్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్ధానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ సమాజిక వర్గంలోని కొందరు పెద్దలు తమకు కొన్ని విషయాలు తెలియజేయటం జరిగిందని వాటిపై స్పదించేందుకు నేడు విలేకరుల సమావేశం నిర్వహించటం జరిగిందన్నారు. తమకు తెలిసిన విషయాల ప్రకారం తమ సమాజిక వర్గంలోని మరో వర్గం నాయకులు నేడు మంత్రులు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ ప్రభాకర్‌రెడ్డి సహకారంతో పోలీసుల బలగాల అండ దండలో అలయాన్ని వారి ఆదీనంలోకి తీసుకోవటం జరుగుతుందని తెలిసిందన్నారు. మరోవర్గం నాయకులు ఆయన బాధ్యతలు తీసుకోవాలను కోవటంలో తమకు ఎటువంటి అభ్యం తరం లేదని, అయితే 2017లో ఆనాడు ఉన్న కమిటి దేవస్ధానం ఎలా జనరల్ బాడీ నిర్వహించి ఎలక్షన్ నిర్వహించి 3894మంది సభ్యుల అనుత మితో అదికారాన్ని తీసుకున్నామో ఇప్పుడుకూడా అదే పద్దతిని అవలంబించి ఆలయాన్ని స్వాధీన పరుచుకోవాలని, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా నియమాలు, బైలాలు అన్నీ ఒకే విధంగా ఉంటాయని, పెద్దలు తలపెట్టిన రౌడీ విధానాన్ని తెలుగుదేశం అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌లు కూడా సమర్దించరని పేర్కొన్నారు. అమ్మవారి ఆలయాన్ని తమ వర్గానికి చెందిన అమ్మలు, అన్నలు, తమ్ముల్లు, ప్రజలు, సామాను ్యల నుండి సేకరించిన విరాళాళతో నిర్మించి ప్రతి నిత్యం దాదల సహకారంతో దూపదీప నైవేద్యాలు, కైంకర్య సేవలు చేస్తున్నామని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నిత్యాన్నదాన పదకాన్నికూడా దాతల సహకారంతో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. నగరంతోపాటూ జిల్లా, రాష్ట్రంలో కూడా శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయానికి ప్రత్యేక విశిష్టత ఉందన్నారు. అంతటి చరిత్ర కలిగిన అలయాన్ని సా ్వదీన పరచుకునేందుకు బైలాస్‌ను పాటించాలని సభ్యుల అనుమతితో ఎన్నికలు నిర్వహించి అధికారికంగా స్వాదీనం చేసుకోవాలని సూచించారు. ఆలయ బైలా ప్రకారం ఆగస్టు 18వ తేదీ ఆదివారం జనరల్ బాడీనిర్వహించటం జరుగుతుందని, ఇప్పుడు ఉన్న కమిటి ఆగస్టు 20 నాటికి పదవీ బాధ్యతలను పూర్తి కానున్నాయని తెలిపారు. కమిటీలో సభ్యులు ఏ నిర్ణయం తీసుకున్నా అందుకు తాము కట్టుబడి ఉంటామని, పేర్కొన్నారు. అలాగే ఆగస్టు 18న కాకుండా ఎప్పుడు సమావేశం నిర్వహించమని కోరినా తాము సిద్దంగా ఉన్నామయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీరాం సురేష్, సభ్యులు వొమ్మిన ఈశ్వరమురళీకృష్ణ, సోమిశెట్టి రమేష్,కోటా రమేష్, బైసాని జ్యోతి ప్రసాద్, కామేశ్వరరావు, కళ్యాణి,సునీల్, రాజా పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మతులు వేగవంతం చేయండి

**కమిషనర్ సూర్య తేజ**



**నెల్లూరు కార్పొరేషన్,జులై 30,ప్రభాతవార్త:** నెల్లూరు నగర వ్యాప్తంగా రోడ్ల మరమ్మతు పనులను వేగవంతం చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ సూచించారు.ఆర్ అండ్ బి,విద్యుత్ శాఖ,కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మౌళిక వసతుల కల్పనలో భాగంగా ట్రంక్ రోడ్డు,మినీ బైపాస్,పొదలకూరు రోడ్డులపై ఉన్న గుంతలు,ప్యాచ్‌లను గుర్తించి రిపేరు పనులను పూర్తి చేయాలని సూచించారు.వాహన చోదకులకు అసౌకర్యం కలుగకుండా ప్రణాళికాబద్దంగా పనులను చేపట్టాలని తెలిపారు.అదే విధంగా విద్యుత్ శాఖ వారి విధుల్లో భాగంగా వృక్షాల కొమ్మలను తొలగించే సందర్భంలో ముందుగా నగర పాలక సంస్థకు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని,పిదప కార్పొరేషన్ వాహనాల సహాయంతో కొమ్మల వ్యర్ధాలను తొలగించి,వాటిని డంపింగ్ యార్డుకు తరలించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా పారిశుద్య నిర్వహణ చేపడుతామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సూర్య గృహ యోజన పథకం అమలుకోసం నగర వ్యాప్తంగా సోలార్ విద్యుత్ సౌకర్యం కలిగి ఉన్న భవనాలు,ఇతర నిర్మాణాల వివరాలను విద్యుత్ శాఖ వారు ఒక నివేదిక రూపంలో అందించాలని కమిషనర్ కోరారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ ఎమ్.గంగాధర్,టి.సంపత్ కుమార్,ఈ.ఈలు మురళీ కృష్ణ,సోమశేఖర్ చంద్రయ్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య పాల్గొన్నారు.

# అందరికి మెరుగైన వైద్యం అందజేయడమే మా లక్ష్యం



**రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**

**నెల్లూరు రూరల్, జులై 30, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని 36వ డివిజన్ రామయ్య బడి ఏరియాలో సుమారు 110 లక్షల రూపాయిల నిధులతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ని మంగళవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నెల్లూరు నగర కమిషనర్ సూర్యతేజ, మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఘనంగా ప్రారంభించారు. అందరికీ మెరుగైన వైద్య సదుపాయాలు అందించడమే లక్ష్యంగా అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ప్రారంభించినట్లు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిఎపారు. ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ గత 35 ఏళ్లుగా తనకు స్నేహితుడని వారి సహకారంతో నెల్లూరు రూరల్‌లో మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అధికారులందరినీ కలుపుకొని నెల్లూరు రూరల్‌లో అభివృద్ధి పరుగులు తీసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అభివృద్ధి సంక్షేమం ప్రజలకు అందే విధంగా శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కస్టర్ ఇంచార్జ్ సురేంద్రబాబు, అబ్దుల్ రసూల్, శశిధర్, ఆనంద్, మునీర్ శేఖర్, హరికుమార్, అబూబకర్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 3న హెచ్‌టి వినియోగదారుల సదస్సు



**నెల్లూరు, జులై 30, ప్రభాతవార్త – వైద్యం :** ఆగస్టు 3న శనివారం ఉదయం 11 గంటలకు విద్యుత్ భవన్‌లోని స్కాడా బిల్డింగ్ నందు జిల్లాలోని హెచ్‌టి వినియోగదారుల సమావేశం జరుగుతుందని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి. విజయన్ తెలిపారు. మంగళవారం నగరంలోని విద్యుత్ భవన్‌లో విజయన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని హెచ్‌టి వినియోగదారులు అందరు పాల్గొనవచ్చున్నాడు. జిల్లా హెచ్‌టి వినియోగదారులకు విద్యుత్ బిల్లులపై ఏవైనా సమస్యలు ఉన్న సరఫరాలో ఏవైనా సమస్యలు ఉన్న తెలియచేయవచ్చని తెలిపారు. మీ సలహాలు, సూచనలు కూడా పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు.

## ఆర్‌కె ఉన్నతపాఠశాలలో తిథి భోజనం



**వింజమూరు, జులై30, ప్రభాత వార్త :** మండలంలోని చాకలికొం డ రాధాకృష్ణ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం తిథి భోజన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. పాఠశాలలోని తెలుగు ఉపాధ్యాయురాలు షేక్ షమీలా బేగం కుమార్తె పుట్టి రోజు సందర్భంగా విద్యార్థుల పలుం`కాల పండ్లు, భోజనం అందించా రు. 100రోజులు తిథి కార్యక్ర మం ఉంటుందని ప్రధానోపాధ్యా యులు పోలుబోయిన రమేష్ తెలిపారు. విద్యార్థులకు తిథి భోజన కార్యక్రమంలో భాగంగా దాతలు , స్వచ్ఛందసంస్థలు ముందుకు వచ్చి వారి వివాహ, పుట్టినరోజు మహోత్స వాలను ఈకార్యక్రమాన్ని నిర్వహించన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యా యులు విజయకుమారి, సుభాషిణి, సురేష్, సీతామహాలక్ష్మి, పిఇటి వెలుగోటి కృష్ణ, పాఠశాల సిబ్బంది రామిరెడ్డి, గురుశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**కాటేపల్లిలో :** కాటేపల్లి ఉన్నతపాఠశాలలో మంగళవారం తిథి భోజన కార్యక్రమం అమలులో భాగంగా పాఠశాల గణిత ఉపాధ్యాయుడు ఎన్.నర్సింహారావ్ శిక్షసప్తాహ్ పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు భోజనం, పండ్లు అందించారు. ప్రధానోపాధ్యాయులు అంకినపల్లి లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

## మతోన్మాద రాజకీయాల్ని తిప్పి కొట్టండి



**కావలి, జులై 30 ప్రభాతవార్త :** మతోన్మాద రాజకీయాల్ని తిప్పి కొట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ వెంకమరాజు తెలిపారు. కావలి వెలగా శివరామసుబ్బయ్య భవన్ సిపియం కార్యాలయంలో రెండు రోజుల పాటు జరిగే జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల్ని మంగళవారం వెంకమరాజు జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. మతోన్మాదంపై ఆయన అవగాహన కల్పించారు. మతోన్మాదం, వ్యవసాయ కార్మికుల మీద ప్రభావం అనే అంశంపై రాష్ట్ర అధ్యక్షుడు దడాల్ సుబ్బారావు ప్రసంగించారు. దేశంలో మతసామరస్యాన్ని దెబ్బతీసే విధంగా రాజకీయాలు నడుస్తున్నాయని దుయ్యబట్టారు. ఈ మత విశ్వాసాలు, మూఢ నమ్మకాలతో పేద ప్రజలు, ప్రధానంగా కూలీల మీద ప్రభావం చూపుతుందన్నారు. మనుషుల మధ్య విద్వేషాలు పెరుగుతున్నాయన్నారు. కులతత్వం పెరిగిపోతుందన్నారు. తద్వారా వ్యవసాయ కూలీలు బాగా నలిగిపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళపుల్లయ్య, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తాళ్ళూరి మాల్యాద్రి, దేవకుమారి, బెల్లంకొండ నాగమ్మ, సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పెద్దబ్బయ్య, రామచంద్రయ్య, నక్కా రాధయ్య, కాంతారావు, రాధాకృష్ణయ్య,ఆంతోని, జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మనుబోలుకు వచ్చే తహశీల్దార్ ఎవరో..




**మనుబోలు, జులై30, ప్రభాతవార్త :** మండల తహశీల్దార్ కార్యాలయానికి కొత్తగా వచ్చే తహశీల్దార్ ఎవరనే సందిగ్ధత వీడలేదు. ఈ ఏడాది మార్చి 16లో ఎన్నికల కోడ్, ఎన్నికల అనంతరం ఒంగోలు జిల్లా నుంచి చిరంజీవి అనే తహశీల్దార్ మనుబోలులో ఎలక్షన్ డ్యూటీకి వచ్చి వెళ్లిపోయాడు. 2024 కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మనుబోలుకు ఎవరు కొత్త తహశీల్దార్ అనేది ఇంకా స్పష్టత రాలేదు. ఇందుకూరుపేట నుంచి సుబ్బయ్య అనే తహశీల్దార్‌ను నియమిస్తారనే ప్రచారం జోరందుకుంది. ముగ్గురు తహశీల్దార్ పేర్లు వినిపిస్తున్నాయి. వీరిలో ఎవరు బుధవారం బాధ్యతలు స్వీకరిస్తారనే చర్చ అటు రెవెన్యూ సిబ్బంది, ఇటు మండల ప్రజలకు ఆసక్తిగా మారింది.

## వరి పొలాలను సందర్శించిన వ్యవసాయాదికారి.



**కొడవలూరు జూలై 30 ప్రభాతవార్త:** కొడవలూరు మండలంలోని వెంకన్నపురం గ్రామంలో మంగళవారం జిల్లా వ్యవసాయాదికారిణి సత్యవాణి వరి పొలాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆమె వరి పంటలో ఆకు ముడత ఎక్కువగా ఉందన్నారు. దీనికి నివారణకు క్లోరిపైరిఫాస్ మరియు వేపనూనె కలిపి పిచికారి చేయాలనీ రైతులకు సూచించారు. ఈ సందర్భంగా రైతులకు వరికి సంబంధించిన ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. అంతేకాక కౌలు రైతులకు సిసిఆర్సీ కార్డు పంపిణీ చేసి వాటి యొక్క ఆవశ్యకత, ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఏవో కార్యాలయం నుంచి ఎడిఎ సరోజ, కోవూరు ఎడిఎ సుజాత, మండల ఆధికారి లక్ష్మి, ఎఇవో అనుష, విఎఎ లిఖిత, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జనన ధృవీకరణ లేని 205 మందిని గుర్తించాం



**కలువాయి జులై 30 ప్రభాతవార్త :** మండలంలో జనన ధృవీకరణ లేని 205 మంది గిరిజనులను గుర్తించినట్లు ఎండిఒ ప్రభాకర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం నిర్వహించిన ఈ సర్వేలో 205 మందికి జనన ధృవీకరణతోపాటు ఆధార కార్డులు కూడా లేవని ఆయన తెలిపారు. సంబందిత అధికారుల ద్వారా గుర్తింపు లేని గిరిజనులకు త్వరితగతిని వారికి కావాల్సి న పత్రాలను అందించి జనన ధృవీకరణ అందించడం జరుగుతుం దని ఎంపిడిఒ తెలిపారు. ఇంకను మండలంలో ఇటువంటి వారు ఎవ్వరైనా ఉన్న ఎడల సంబందిత పంచాయితీ కార్యదర్శి వద్ద పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అన్ని శాఖల అధికారులు హాజరుకావాలి




**వరికుంటపాడు, జులై30, ప్రభాతవార్త :** మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అదికారులు హాజరుకాకపోవడంపై జట్‌పిటిసి రావెళ్ళనాగేంద్ర ఆగ్రహం వ్యక్తంచేశాడు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గవగకట్ల వెంకటలక్ష్మమ్మ ఆధ్యక్షతన మండలసర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగ జట్‌పిటిసి రావెళ్ళ నాగేంద్ర మాట్లాడుతు సమావేశంలో కొన్ని శాఖల అదికారులు హాజరుకాకుండ క్రింది స్థాయి సిబ్బందిని పంపించడం సరికాదన్నారు. అలాగే మండలంలో సచివాలయ భవనాలు పూర్తికాలేదని ఏఇ నాయకులకు కానిసర్పంచ్‌లకుగాని, ఎంఎల్ఎకు కూడా తెలియకుండ తానే స్వయంగ సచివాలయ భవన నిర్మాణం చేపట్టడం ఏంటంటు ప్రశ్నించారు. అదికారులందరు నాయకులు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటు ప్రభుత్వానికి మంచిపేరు తీసుకొచ్చేల చూడాలని కోరారు. అనంతరం వివిదశాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి దేవనబోయిన మధు. ఎంపిడిఒ వెంకటకృష్ణకుమారి, ఎఇపిఆర్ నందకిషోర్, ఎఒరవికుమార్. ఎపిఒ ఆజాంఖాన్, వెటర్‌నరి డాక్టర్ రాఘవేంద్రశర్మ, ఎపియం వైనారూత్, ఇఒపిఆర్‌డి సికిందర్. ఎఇ ఆర్‌డబ్లుఎస్ హనిమిస్సి, ఎంఇఒరమణయ్య, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## శ్రీనిధి రుణాల వసూళ్ళలో జాప్యం తగదు



**వరికుంటపాడు. జులై30, ప్రభాతవార్త :** శ్రీనిధి రుణాల వసూళ్ళలో సిసిలు, విఒఎలు, జాప్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీనిధి జిల్లాఎజిఎం కామాక్షయ్య అన్నారు. మంగళవారం స్థానిక శ్రీశక్తి భవన్‌లో ఎపిఎం వైనారూత్ ఆద్వర్యంలో స్రీనిది రుణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఎజిఎం కామాక్షయ్య మాట్లాడుతు వరికుంటపాడు మండలంలో షుమారు 20లక్షల రూపాయలవరకు రుణ వసూళ్ళు ఆగిపోయి వున్నాయని విఒఎలు, సిసిలు పనిచేస్తున్నారా లేదా అని ఆగ్రహం వ్యక్తంచేశాడు. మొండి బకాయిలకు సంబందించి నోటీసులుఎందుకివ్వలేదని ప్రశ్నించారు. గువ్వాడి, కామ్‌చెరువు. ఎన్‌బి కాలని, నార్త్ కొండాయపాళెం, తోటలచెరువుపల్లి, వరికుంటపాడులకు సంబందించి7సంఘ బంధాలలకు నోటీసులు వెంటనే అందించి రుణాలు చెల్లించకపోతే వారిపై ఆర్ఒ యాక్ట్‌కు సిఫార్స్ చేయాలని సూసించారు. ఆగష్టులోపు రుణాలు వసూలు చేయకపోతే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించాడు. లోన్లు ఇచ్చేటపుడు, కట్టించేటపుడు సభ్యులవద్ద ఎవరైన వసూళ్ళకు పాల్పడితే చర్యలుంటాయని అన్నారు. ఈకార్యక్రమంలో శ్రీనిధి మేనేజర్ మౌనిక, సిసిలు, విఒఎలు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుల ఫోటోల ఆవిష్కరణ




**వరికుంటపాడు, జులై30, ప్రభాతవార్త :** స్థానిక ఎంపిడిఒ, వెలుగు కార్యాలయాలలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళాయణ్, ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ చిత్ర పటాలను మండలపార్టీ కన్వీనర్ చంద్ర మధుసూదన్‌రావుజట్‌పిటిసి సభ్యులు రావెళ్ళ నాగేంద్ర ఆద్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగ చంద్ర మధు మాట్లాడుతు ఎన్‌డిఎ కూటమి అఖండ మెజారిటితో విజయం సాధించి అదికారాన్ని చేపట్టిందని ఈసందర్భంగ కార్యాలయాలలో పాలకుల ఫోటోలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని తప్పక నెరవేర్చి ప్రజా సంక్షేమ పాలనను సాగిస్తారన్నారు. జట్‌పిటిసి రావెళ్ళ నాగేంద్ర మాట్లాడుతు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆద్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పదంలో ముందుకు సాగుతుందని అన్నారు. ఇచ్చినహామీలలో అన్నా క్యాంటీన్, మెగా డిఎస్‌సి, పెన్స న్లు పెంపు, ఉచిత ఇసుక వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి గవదకట్ల వెంకటలక్ష్మమ్మ, మండలపార్టీ ప్రదానకార్యదర్శి పోలుబోయిన శ్రీకాంత్‌యాదవ్, తెలుగు యువత అద్యక్షుడు ముజ్జే లక్ష్మీనారాయణ. వైస్ ఎంపిపి దేవనబోయిన మధు, నాయకులు పేరం సుధాకర్‌రెడ్డి, తెల్లగొర్ల వెంకటయ్య, లాబాన్ తదితరులు పాల్గొన్నారు.

## వంద అడుగుల జాతీయ పతాక పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కుమార్తె, అల్లుడు



**కావలి, జులై 30 ప్రభాతవార్త :** కావలి పట్టణ ఫైరాఫీస్ రోడ్డులో అన్న క్యాంటిన్ ఎదురుగా వంద అడుగుల జాతీయ పతాకం ఏర్పాటు పనులను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కుమార్తె సంహితారెడ్డి, అల్లుడు బినిత్‌రెడ్డి దంపతులు పరిశీలించారు. ఈ సందర్భంగా సంహితారెడ్డి మాట్లాడారు. ప్రతి ఒక్కరిలో జాతీయ భావం పెరగాలని తన తండ్రి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సొంత నిధులతో వంద అడుగుల జాతీయ పతాకాన్ని ఏర్పాటు చేస్తున్నారన్నారు. జాతీయ పతాకం, సెల్ఫీ పాయింట్, వాటర్‌ఫ్లో సంబంధించి పూర్తి డిజైన్ తాను రూపొందించానని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. కావలి పట్టణ ట్రంకురోడ్డులో రాకపోకలు సాగించే ప్రజల్ని ఈ వంద అడుగుల జాతీయ పతాకం ఎంతగానో ఆకర్షిస్తుందన్నారు. వారి వెంట టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో గిరిజన బాలిక మృతి



**వెంకటేశ్వరపురం(రాపూరు), జులై30ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరు పంచాయితీ పరిధిలోని వెంకటేశ్వరపురం గిరిజన కాలనీలో పాముకాటుకుగురై మంగళవారం తెల్లవారుజామున భూపతి లతానీ(10), అనే గిరిజన బాలిక మృతి చెందింది. ఇందుకు సంబందించినవివరాలు ఇలా వున్నాయి. వెంకటేశ్వరపురం కాలనీకి చెందిన వెంకటరామయ్య కుమార్తె తన తల్లితండ్రులతో కలసిఇంటిలో నిద్రిస్తుం డగా తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో పాముకరవడంతో బాలిక కేకలు వేయడంతోనిద్రలేచిన తల్లితండ్రులు చూడగా పాము బాలికను గట్టిగా కరచి పట్టుకోని వుండటం చూసి పామును చంపిచికిత్స నిమిత్తం రాపూరు సామాజిక ఆరోగ్య కేంద్రనాకి తరలించగా అప్పటికే బాలిక మృతి చెందినట్లువైద్యులు తెలిపారు. కేసు నమొదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మాల్యాద్రీ తెలిపారు.

## శ్రీరామదూత ఆశ్రమానికి కావలి, కందుకూరు ఎమ్మెల్యేలు రాక

**కావలి, జులై 30 ప్రభాతవార్త :** కావలి సమీపంలోని చేవూరు శ్రీరామదూత స్వామి ఆశ్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావులు బుధవారం విచ్చేస్తారని కావలి ఎస్‌బిఐ విశ్రాంత అధికారి శ్రీరామదూత స్వామి అనాథ పిల్లల పాఠశాల బాధ్యుడు టి.శ్రీనివాసులు తెలిపారు. ఈ ఆశ్రమంలోని అనాథ పిల్లల పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, ఆడియో విజువల్ క్లాసెస్ ప్రారంభోత్స వ కార్యక్రమంలో కావలి, కందుకూరు ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రెండు నియోజకవర్గాల ప్రముఖులకు తెలిపారు.

## సొమ్మును కాజేయడమే ఆన్‌లైన్ ముఠాల పని

**నెల్లూరు, జులై 30, ప్రభాతవార్త – వైద్యం :** మా సంస్థ నుండి విద్యుత్ కనెక్షన్ తొలగిస్తామని ఎలాంటి మెసేజ్లు పంపమని దాని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క విద్యుత్ వినియోగదారుడు జాగ్రత్త పాటించాలని అలా చెబుతూ కొంతమంది ఆన్‌లైన్‌లో విద్యుత్ కనెక్షన్ కట్ చేస్తామంటూ బెదిరింపుతో వినియోగదారుల డబ్బులు కాజేయడమే పనిగా పెట్టుకున్నారని అలాంటి వాళ్ళ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ నెల్లూరు జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ విజయన్ తెలిపారు. మంగళవారం నగరంలోని విద్యుత్ భవన్‌లో విజయన్ విలేకరులతో మాట్లాడఉతూ కరెంటు బిల్లు బకాయిలు ఉన్నారంటూ ఎస్ఎంఎస్ పంపించి డబ్బులు దోచుకునే ఆన్‌లైన్ ముఠాలు ఎక్కువైనాయని విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వి. విజయన్ తెలిపారు. ఈ ఆన్‌లైన్ మోసాలు చేసేవారు ఎలా ఉన్నారంటే మొదట మనకు ఒక ఎస్ఎంఎస్ పంపుతారు. మీ కరెంటు బిల్లు బకాయి ఉన్నారు. కనుక మీ కరెంటు కట్ చేస్తున్నాము అని ఎస్ఎంఎస్ పంపుతారు. మీకు ఏమైనా సందేశాలు ఉంటే ఎలక్ట్రిసిటీ అధికారికి ఫోన్ చేసయండి అని ఒక నెంబర్ ఇస్తారు. ఈ విధంగా మెసేజ్ వస్తుంది. మనం బిల్లు చెల్లించి ఉన్న ఇంకా చెల్లించకపోయినా ఎస్ఎంఎస్ చూస్తానే సహజంగా కొంచెం భయవేస్తుంది. వెంటనే ఎస్ఎంఎస్‌లో ఉన్న ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేస్తాం అవతల వ్యక్తి ఎలక్ట్రిసిటీ అధికారిగా పరిచయం చేసుకుంటారు. మీరు భయపడాల్సి న పనిలేదు అని చెప్పి ఓ ఆన్‌లైన్ లింక్ పంపిస్తున్నాను ఆ లింకు ద్వారా మీరు బిల్లు కట్టవచ్చని చాలా అభిమానంగా చెప్తాడు. కరెంటు కట్ చేస్తారని భయంతో ఉన్న ప్రజలు ఆ లింకును క్లిక్ చేసి డబ్బులు చెల్లిస్తారు. మనం డబ్బు పంపిన లింకు ద్వారా సైబర్ నేరగాళ్లు వెంటనే మన అకౌంట్‌లోనే డబ్బులు ఖాళీ చేస్తున్నారు. డబ్బు కట్ అయిన తర్వాత మనకు బ్యాంకు నుంచి ఎస్ఎంఎస్ వచ్చినప్పుడు కానీ మనకు తెలిసే అవకాశం ఉండదు. తర్వాత బ్యాంకుకు పోయి ఫిర్యాదు చేసిన పోలీసులకు ఫిర్యాదు చేసిన ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. తాజాగా ఈ తరహా ఎస్ఎంఎస్ రావడం మొదలైంది. ఒక పద్ధతి ప్రకారం మోసం చేయడమే లక్ష్యంగా చేసుకొని బ్యాంక్ అకౌంట్‌లోని డబ్బులు దోచుకునే కొత్త రకం మోసాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండటమే అవసరమని ఎస్ఈ తెలిపారు. అనధికారికంగా వచ్చే లింకులను ఓపెన్ చేయకుండా ఉండాలని అనుమానం ఉన్నప్పుడు వెంటనే తమ కార్యాలయాలకు ఫిర్యాదు చేయడం మంచిదని వారు తెలిపారు. అదే విధంగా ఏదో ఒక నెంబర్ నుంచి మీ కరెంట్ కనెక్షన్ కట్ చేస్తామని ఎస్ఎంఎస్ రాగానే తమ సిబ్బందిని సంప్రదించి నిజా నిజాలు తెలుసుకోవడం అవసరమని ఎస్ఈ తెలిపారు. ఈ తరహా మోసాలు ఎక్కువగా ఉన్నాయని వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని. జిల్లాలోని అధికారులను కూడా అప్రమత్తం చేశామని అలాగే ప్రజలను చైతన్యపరిచేందుకు ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు.

## కోదండరామపురంలో దొంగల ముఠా స్వైర విహారం



**మనుబోలు, జులై30, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మనుబోలు కోదండరామపురంలో సోమవారం తెల్లవారుజామున దొంగల ముఠా హల్చల్ చేశారు. రాత్రి ఒక మోస్తారు వర్షం కావడంతో దొంగలకు భాగా కలిసి వచ్చింది. ఈ ప్రయత్నంలో ముందుగా గుర్తు తెలియని వ్యక్తులు స్థానిక దేవాంగుల వీధిలో ఉన్న పోలేరమ్మ గుడిని టార్గెట్ చేశారు. పోలేరమ్మ తాళిబొట్టు, ఒక జత బంగారు కళ్ళు, ఒక గ్రాము ముక్కపుడక ఎత్తుకెళ్లారు. హుండీని పెకిలించి డబ్బులు తీసుకొని పక్కనే పొదల్లో పారేసి వెళ్లారు. పోలేరమ్మ గుడి గ్రిల్స్‌ను మూడు చోట్ల ఉన్న తాళపు బుర్రను విరిచేసి ఈ చోరీకి పాల్పడ్డారు. ఈ పోలేరమ్మ గుడిలో ఏడాదికి మూడు సార్లు దొంగతనం జరగడం గమనార్హం. పోలేరమ్మ గుడి వీధిలోనే బ్రాందీ షాపు ఉండటం దొంగలకు బాగా ఉపయోగంగా మారింది. అనంతరం ఇక్కడ పక్క వీధిలోనే గోపిరెడ్డి నిర్మలమ్మ ఇంట్లో ఆమె నెల్లూరు వెళ్లింది గమణించి గ్రిల్స్ పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. ఇంట్లో ఉన్న రూ.15వేలు నగదు, రూ.15వేలు విలువ చేసే మూడు జతల కమ్మలను ఎత్తుకెళ్లారు. ఈ సమాచారం అందుకుని మంగళవారం మధ్యాహ్నం గోపిరెడ్డి నిర్మలమ్మ ఇంటికి వచ్చి చూసి లబోదిబోమని పోలీసులకు సమాచారం ఇచ్చింది. క్లూస్ టీమ్ వచ్చి వేలిముద్రలను సేకరించి వెళ్లారు. అనంతరం నాలుగు వీధుల అవతల ఉన్న కోదండరామస్వామి దేవాలయంలో తాళాలు పగలగొట్టి దేవాలయంలోకి చొరబడ్డారు. దేవాలయంలో ఎలాంటి వస్తువులు దొరకలేదు. ఇక పక్కనే దక్షిణంగా ఉన్న రాదయ్య నివాసంలో ఎవరు లేరని తెలుసుకుని గోడ దూకివెళ్లి తలుపులు పగలగొట్టి ఇంట్లో డబ్బులు, బంగారం కోసం గాలించారు. ఆ ఇంట్లో కూడా కాని డబ్బులు దొరకలేదు. అదే విధిలో తూర్పుగా ఉన్న మరో రిటైర్డ్ టీచర్ వెంకటశేషయ్య నివాసంలోకి గోడ దూకి వెళ్లారు. తలుపుముందు వేసిన గిడిని విరగొట్టేసి ఇంట్లోకి దూరారు. ఇంట్లో బెడ్‌రూమ్, హాల్ అంతా వస్తువులను, బీరువాను చిందరవదర చేశారు. ఇక్కడ దొంగలకు ఏమి దొరక్కపోవడం గమనార్హం. నాలుగు చోట్ల దొంగతనం జరుగుతున్నా ఏ ఒక్కరికి అలికిడి రాకపోవడం దొంగలకు భాగా కలిసివచ్చింది. మంగళవారం ఎస్సై అజయ్‌కుమార్ ఉదయాన్నే చోరీ జరిగిన దేవాలయాలు, ఇళ్లను పరిశీలించారు. క్లూస్ బృందం వచ్చి వేలిముద్రలను సేకరించి వెళ్లారు. ఈ దొంగల స్వైర విహారంతో కోదండరామపురంలో జనాలు బెంబేలెత్తిపోతున్నారు. ఈ మధ్య కాలంలో మనుబోలులో వరుసగా చోరీ ఘటనలు గ్రామస్తులను హడలెత్తిస్తున్నాయి. ఎస్సై అజయ్‌కుమార్ కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## వరిలో ఎలుకల నివారణకు బ్రోమోడైలీన్



**ఇందుకూరుపేట, జులై30, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలంలోని జగదేవిపేట గ్రామంలో వరి పొలాలను మండల వ్యవసాయాధికారి డి.రఘునాథ్ మంగళవారం పరిశీలించారు. రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి దుబ్బులను ఎలుకలు కొరికి నాశనం చేయడం, అలాగే ఆకుముడత పురుగు, కంకినల్లి తాకిడి ఉన్నట్లు గుర్తించారు. ఎలుకల నివారణకు 100 గ్రాముల బ్రోమోడైలీన్ మందును 5-6 కేజీల నూకలు మరియు 100 గ్రాముల వంటనూనె ఈ మూడింటిని కలిపి ఒక మిశ్రమంగా చేసుకొని పొలాల గట్లపైన ఉండే ఎలుకల బొరియలు ఉండేచోట నుంచి ఉంచడం వలన వాటిని తిని ఎలుకలు నశిస్తాయని తెలియజేశారు. ఈ మిశ్రమం 35నుంచి 40 ఎకరాల వరి పొలాలకు సరిపోతుందన్నారు. అదే విధంగా ఆకునల్లి, కంకినల్లి నివారణకు ప్రాపోనోపాస్ 2 మి.లీకు లేదా స్పైరో మెసిఫిన్ 1 మి.లీ లేదా ప్రో పర్గిట్ 1.5 లీటరు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. వరిలో వకుముడత, పురుగు నివారణకు పిలక దశలో క్లోరంట్ల నీలి ఫోర్ 0.3 మి.లీ లేదా క్లోరిపైరిఫాస్ 2.5 లేదా మోనోక్రోటోపస్ 1.6 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. చిరుపొట్ట దశలో కాంటాక్ట్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లేదా ఏసిపేట్ 1.5 గ్రాములు లేదా ఫ్లుబెండమై 0.1 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు నవీన్, జగదేవిపేట గ్రామ రైతులు పాల్గొన్నారు.

## చర్యలు చేపట్టాలని కోరాం

**చేజర్ల జులై 30 ప్రభాతవార్త :** చేజర్ల మండలం కొలపనాయుడు పల్లి గ్రామంలో ఆదూరుపల్లి సెక్టార్‌లో ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌గా ఉన్న యనమల. సుబ్బరత్నమ్మపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరినట్లు జిల్లా మైనింగ్ డిప్యూటి డైరక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం ప్రభాతవార్తతో మాట్లాడుతు సుబ్బరత్నమ్మకు మైనింగ్ స్టాకు పాయింట్ కోసం గత సంవత్స రం ధరఖాస్తు చేసుకున్న సమయంలో తాను ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన లేదని అన్నారు. దీంతో పలు పత్రికలలో ఇటీవల ఆమె ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తు శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహ మినిరల్స్ యజమానిగా కొనసాగుతుందని పత్రికలో వార్త కధనాలు వెలువడడంతో ఐసిడిఎస్ పిడికి అమె పై చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఆయన తెలిపారు.

## ఉపాధీ పనులు పరిశీలన



**కలువాయి జులై 30 ప్రభాతవార్త :** మండలంలోని నూకనపల్లి గ్రామం నందు ఉపాధీ హామి ద్వారా జరుగుతున్న పంట కాలువ పనిని మంగళవారం ఎంపిడిఒ ప్రభాకర్ పరిశీలించారు. సంబందిత పనికి కూలీలు ఎంత మంది వచ్చారు. ఎంతమందికి మస్టర్లు వేశారు అనే వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఇటీవల జరిగిన సామాజిక తనీఖిలో మండలంలో భారీగా అవకతవకలు వెలుగులోకి రావడంతో మండలంలో జరుగుతున్న ఉపాధీ పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఎంపిడిఒతోపాటు ఎపిఎం మురళీ తదితరులున్నారు.

**కుల్లూరులో ఉపాదీ కూలీలకు పనుల కల్పన :** మండలంలోని కుల్లూరు పంచాయితీ ఉపాధీ కూలీలు తమకు పనులు కల్పించాలని కోరుతు జిల్లా కలెక్టర్ దృష్టికి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా 12 వందల మంది ఉపాధీ కూలీలు కుల్లూరు, వెంకటరెడ్డిపల్లి ,రాజుపాళెం గ్రామాలలో పనులు చేసుకుంటు జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళినా పట్టించుకోవడం లేదని కలెక్టర్ వద్ద మొర పెట్టుకున్నారు. కొత్త ప్రభుత్వం వచ్చాక 3 రోజులు పనులు మొదలు పెట్టి ఆపివేశారంటు ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే కుల్లూరులో పనులు మొదలు పెట్టాలని మండల అధికారులకు ఆదేశించగా ఉపాధీ కూలీలకు మంగళవారం పని కల్పించారు.

## భూమి పరిశీలన



**జలదంకి, జులై30, ప్రభాతవార్త:** జలదంకి మండలం కోదండరామపుర గ్రామ పరిధిలోని రెండె కరాల భూమిని విఆర్ఓ సుకుమార్ మంగళవారం పరిశీలించారు. ఆభూమి గ్రామానికి చెందిన నాగార్జున అనేరైతు గత పదిహేనేళ్ళనుంచి సాగుచేసుకుంటు అనుభవంలో వున్నాడు. అదే క్రమంలో గతరెండు రోజులక్రితం సేద్యపుపనులు చేసేందుకు ఉపక్రమించగ వేములపాడుకు చెందిన రమణయ్య అనే వ్యక్తి పనులకు అడ్డుతగిలి ఇబ్బందిపెట్టాడని సోమవారం నాగార్జున తహిసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించి న్యాయంచేయాలని వేడుకున్నాడు. స్పందించిన డిప్యూటీతహసిల్దార్ భరత్ భూమిని పరిశీలించాలని ఆదేశించాడు. దీంతో విఆర్ఓ విఆర్ఏ విజయ్‌ను వెంటబెట్టుకొనిపొలంలోకి వెళ్ళాడు. పరిశీలించి రికార్డుల ప్రకారం ఆది వాగుపోరంబోకని కావున తన పరిధిలో ఏమిచేయలేనని వున్న వాస్తవస్థిని డిటికి వివరి స్తామని తెలియజేశాడు. పైఅదికారుల ఆదేశాల ప్రకారం నడుచుకోవాలని సూసించాడు.

## డెంగ్యూపై విద్యార్థులకు అవగాహన



**జలదంకి, జులై30, ప్రభాతవార్త:** జలదంకి మండలం చామదల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్ధిని, విద్యార్థులకు మంగళవారం డెంగ్యూడయోరియాపై అవగాహన కల్పించారు. జలదంకి ప్రాథమిక ఆరోగ్యకేంద్ర హెల్త్ ఎడ్యుకేటర్ హరిప్రసాద్, యూనిట్ అదికారి లక్ష్మీనర్స య్యలుపాటలద్వార సమగ్రంగ తెలియజేశారు .మురుగునీరు, మంచినీటి నిల్వలలో మలేరియ, డెంగ్యూ, బోదకాలు, మెదడువాపు మహమ్మారి జబ్బులనుకలుగజేసి దోమలు వృద్ధిచెందుతాయని తెలిపారు. దీని నివారణకు పరిసరాల పరిశుభ్రం, ప్రతి శుక్రవారం డ్రైడేను పాటించడం వంటి నివారణచర్యలద్వార నిర్మూలించవచ్చని వివరించారు. అంతే కాకుండ పరిశుభ్రమైన ఆహారం తప్పక తీసుకోవాలని సూసించారు. కావున విద్యార్థులు తల్లి దండ్రులకు వీటిపై సవివరంగ తెలియజేసి ఆరోగ్యాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయులు, ఆశావర్కర్లు తిరుపతమ్మ, నాగమణి, పద్మావతి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ అధికారులచే వరి, వేరుశనగ పంట పరిశీలన



**బిట్రగుంట, జులై 30 ప్రభాతవార్త :** బోగోలు మేజర్ పంచాయతీలోని చెంచులక్ష్మీపురం గ్రామంలో మంగళవారం కావలి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సి.హె చ్.నాగరాజు మండల వ్యవసాయ శాఖాధికారిణి విజయలక్ష్మీతో కలిసి వరి, వేరుశనగ పంటల్ని పరిశీలించారు. వరిలో కాండ్ర తొలుచు పురుగు నివారణకు, వేరుశనగలో పంట సాగుచేయుటలో రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. కౌలు సాగుచేసే రైతులు కౌలు గుర్తింపుకార్డుల కోసం గ్రామ రెవెన్యూ అధికారికి అవసరమైన పత్రాలు సమర్పించి గుర్తింపు కార్డులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ కార్యదర్శి లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలకు గ్రిల్‌గేటు ఏర్పాటు



**బిట్రగుంట, జులై 30 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పసుపులేటి హర్ష భరత్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు పసుపులేటి లక్ష్మి, సాయి బాబా దాతృత్వంతో ఏర్పాటు చేసిన గ్రిల్ గేటును మంగళవారం మండల విద్యాశాఖాధికారులు నంసింహారావు, జయమ్మల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఇవోలు మాట్లాడుతూ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు ఏర్పాటుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గంగాధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ ప్లస్ 2 బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాలలో విజ్ఞానవంతమైన విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. అందుకు నిదర్శనంగా తమ కళాశాల నుండి ఇద్దరు ఎంసెట్ పరీక్షలు రాయగా వారిద్దరు అగ్రికల్చర్ బిఎస్సీకి ఎంపికయ్యారని తెలిపారు. తమ కళాశాలలో పాఠ్యాంశాలతో పాటు ఎంసెట్ ఉత్తీర్ణులయ్యే విధంగా శిక్షణ ఇస్తామన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మండల విద్యాశాఖాధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కొండ బిట్రగుంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు, చెంచులక్ష్మీపురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు లుర్దురాజు, కొత్తూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారద, సహోపాధ్యాయిని విజయ, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

## పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ



**కావలి రూరల్, జులై 30 ప్రభాతవార్త :** కావలి పట్టణం వైకుంఠపురం క్వాలిటీ చికెన్ సెంటర్ యజమాని పి.వి.రమణయ్య, లీలా దంపతుల కుమారుడు పి.వి.శ్రుహాన్ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో బాలకృష్ణారెడ్డినగర్‌లో నివాసం వుంటున్న గిరిజనులకు, జంగాలకాలనీలోని నిరుపేదలకు 50 భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ కుమారుడి పుట్టిన రోజు సందర్భంగా పేదలకు ఒకపూట అయినా ఆకలి తీర్చడం గొప్ప విషయమన్నారు. దాతలు రమణయ్య, లీలాలకు ధన్యవాదాలు తెలిపారు. పి.వి.శ్రుహాన్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## కృష్ణపట్నం పంచాయితీలో జరిగిన అవినీతి పై విచారణ చేయండి



**ముత్తుకూరు, జులై 29, ప్రభాతవార్త :** పారిశ్రామిక వాడైన మండలంలోని కృష్ణపట్నం పంచాయితీలో అవినీతి భారీగా జరిగిందని దానిపై విచారణ జరిపించాలని కృష్ణపట్నం టిడిపి నాయకులు రాగాల శివకృష్ణ మామిడాల శ్రీనివాసులు, కర్ణం రాజేష్, కార్తీక్ నెల్లూరులోని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాగల శివకృష్ణ మాట్లాడుతూ కృష్ణపట్నం పంచాయితీలో ఇళ్ల స్థలాల కేటాయింపులో అవతవకలు జరిగాయని జరిగే అలాగే సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు నాసిక నిర్మాణం చేపట్టారని అలాగే సిఎస్ఆర్ నిధులు ఎంత వరకు ఖర్చు పెట్టారు. అనేది కూడా విచారణలో చేపట్టాలని చంద్రమోహన్ రెడ్డికి తీసుకెళ్లేమన్నారు. అనంతరం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి కృష్ణపట్నం పంచాయితీలో అవినీతిపై విచారణ చేపట్టి బాధితులు అయిన వారి పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.

## పాఠశాల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావాలి



**కోవూరు జూలై 30 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠ శాల ల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు సకాలం లో పూర్తి చేసేలా సంబంధిత పాఠశాల ప్రధానో పాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్ఎస్ఏ ఏఎంవో సుధీర్ తెలిపారు. కోవూరు మండలం లోని పలు పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధానో పాధ్యాయులతో మాట్లాడుతూ ప్రస్తుతం పాఠశాలలకు ఎంతమేర నిధులు విడుదలయ్యాయి. ఎంతమేర పనులు జరిగాయి.. పూర్తయ్యేందుకు ఎంత మేర నిధులు అవసరమవుతాయో అడిగి తెలుసుకున్నారు. చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పని సరిగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన ప్రధానోపాధ్యా యులకు సూచించారు. అదేవిధంగా పనులు జరుగుతున్న పాఠశాల ప్రాంతాల్లో ఆ వైపుకు విద్యార్థులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆయన పాఠశాల విద్యార్థులతో అభ్యసన సామర్థ్యం , తదితర అవశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మ, ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

## ద్విచక్ర వాహనచోదకులకు హెల్మెట్ తప్పనిసరి



**కోవూరు జూలై 30 ప్రభాతవార్త :** ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, దీని వలన ప్రమాదాలు నివారించేందుకు దోహదపడుతుందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసూన అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్‌లో ఉన్న వైకేఆర్అండ్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ కళాశాలకు మోటార్ వెహికల్‌పై వచ్చే ప్రతి విద్యార్థి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అసిస్టెంట్ వెహికల్ ఇన్‌చార్జి జి. రఘువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనాల వలన జరిగే ప్రమాదాల్లో హెల్మెట్ ధరించడం వలన 80 శాతం ప్రమాదాల నుంచి ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. దిచక్ర వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించకపోతే వెయ్యి రూపాయల వరకు జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. కొన్ని అనివార్య పరిస్థితుల్లో లైసెన్స్ రద్దు చయడం వంటి శిక్షలు కూడా ఉంటాయన్నారు. వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ ఫోర్‌ఈఎస్ అనగా ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్, ఎమర్జెన్సీ మరియు ఎన్‌ఫోర్‌మెంట్ అనే నాలుగు అంశాల మీద ప్రతి డిగ్రీ కళాశాల విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం. మధుసూదన్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రామ్‌ప్రసాద్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## ఆయుర్వేదంలో మంచి విలువైన మందులు ఉన్నాయి



**కోవూరు జూలై 30 ప్రభాతవార్త :** ఆయుర్వేదంలో మొండి రోగాలను సైతం నయం చేసే మంచి నాణ్యమైన మందులు ఉన్నాయని, వాటిని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గంగాధర్ తెలిపారు. స్థానిక వారధి సెంటర్ పరిధిలోని గిరిజన కాలనీల్లో వృద్ధులకు వచ్చే రోగాలు, వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంగళవారం ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సోకిన కరోనా సమయంలో సైతం ఆయుర్వేదంలో అనేక రకాలైన మందులను రోగులకు అందజేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆయుర్వేదంలో అనేక దీర్ఘకాలిక రోగులను నయం చేసే సరైన చికిత్స, మందులు కూడా ఉన్నాయన్నారు. మనిషిలో రోగ నిరోధక శక్తిని గణనీయంగా పెంపొందించేందుకు ఈ ఆయుర్వేద మందులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మధుమేహం, క్యాన్సర్ వంటి రోగాలను కూడా ఆయుర్వేదంలో మంచి మందులు ఉన్నాయని, వాటిని వారు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

## దుంపల కాలువ మరమ్మతులకు ఎట్టకేలకు మోక్షం



**కోవూరు జూలై 30 ప్రభాతవార్త :** కోవూరుకు సంబంధించి ప్రధాన పారుదల , మురుగునీటి కాలువ పూడికతీతకు ఎట్టకేలకు మోక్షం లభించింది. కోవూరు ఎమ్మెల్యేగా ఇటీవల ఘన విజయం సాధించిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఈ కాలువ పూడికతీత పనులపై సంబంధిత రైతులు, ప్రజాప్రతినిధులు, నేతల సూచనల మేరకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో మంగళవారం ఈ దుంపల కాలువ పరిస్థితి ఏ విధంగా ఉందనే అంశంపై ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వర్లు, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఇంతా మల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గాదిరాజు అశోక్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, తదిత రులు ఈ కాలువ పరిస్థితిపై నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దుంపల కాలువ పలు ప్రాంతాల్లో ఆక్రమణలకు గురైందని, అటువంటి వారికి కూడా చట్టప్రకారం నోటీసులు అందిం చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ దుంపల కాలువ పూడికతీత పనులు పూర్తయితే కోవూ రుకు అనేక ఉపయోగాలు కూడా ఉన్నాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కాలువ పూడికతీత పనులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు చేపట్టేలా చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. టీడీపీ నేతలు బాల రవి, మదన్‌రెడ్డి, పిచ్చిక మధుసూదన్‌రావు, తదితరులు ఉన్నారు.

## రికార్డు నిర్వహణ పారదర్శకంగా ఉండాలి



కోవూరు జూలై 30 ప్రభాతవార్త : పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థు లకు విద్యా బుద్ధులు అందిస్తున్న అంగ న్‌వాడీ కార్య కర్తలు తమ తమ కేంద్రా లకు సంబంధించిన రికార్డుల నిర్వ హణ పారదర్శకంగా ఉండాలని ఐసీడీఎస్ సీడీపీవో జ్యోతి అన్నారు. కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో మంగళవారం కోవూరు సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రం ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటించడమే కాకుండా చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యను అందించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా చిన్నారులకు ఇవ్వడమే కాకుండా గర్భవతులకు, బాలింతలకు ఈ పౌష్టికాహారాన్ని అందించేలా తగు చర్యలు తీసుకోవాలనానరు. పౌష్టికాహారం సక్రమంగా తీసుకోకుంటే ఏ విధమైన ఇబ్బందులు వస్తాయో గర్భవతులకు వివరించాలన్నారు. సమయపాలన పాటించని అంగన్‌వాడీ కార్యకర్తలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

**RAMIREDDY SUBBARAMI REDDY ENGINEERING COLLEGE**
(AUTONOMOUS)
(Approved by AICTE. Permitted by Govt. of A.P. & Affiliated to JNTU Anantapur)
N.H.-16, Kadanuthala (V), Bogolu (M), Kavali-524142, SPS Nellore (Dt.)
Non-minority Institution :: Ph:08626-297655, Mobile: 9640832229, 9948189711
EAPCET Code: RSRN Website: www.rsrec.edu.in

NOTIFICATION FOR ADMISSION INTO I BTECH CATEGORY "B" SEATS::2024-25

Applications are invited from eligible candidates for admission into B.Tech I Year course under 30% Category "B"(Non-NRI) seats for the Academic year 2024-25 in the following branches in accordance with rules and guidelines as prescribed by APSCHE & AP State Government:

| B.Tech Course | CIVIL | EEE | ECE | CSE | CSE (AI&DS) |
|---|---|---|---|---|---|
| Sanctioned Intake | 60 | 60 | 120 | 300 | 60 |
| 30% Category-B (Non-RI) seats | 18 | 18 | 36 | 90 | 18 |

Application forms can be downloded from the college website online or obtained from the office of the College from 01-08-2024 during working hours. The Last date for submission of filled in applications along with copies of relenant certificates/ documents by online. Reg. Post or in person at the College office is 05-08-2024. Merit/ selected list will be dislayed on 08-08-2024. For more details and updates in admission process visit the college website: www.rsrec.edu.in
-For Admission details Contact: 9948189711
Date: 30.07.2024 Sd/-Principal

## పింఛన్ల పంపిణీ 1వ తేదినే పూర్తికావాలి



**కోవూరు జూలై 30 ప్రభాతవార్త :** ఆగస్టు 1వ తేదిన పింఛన్ల పంపిణీ 99 శాతం మేర పంపిణీ చేసేలా సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీరామాంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం ఆయన టెలీ కాన్ఫరెన్స్‌లో మండలంలోని అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం తహసల్దార్ కార్యాలయంలో జరిగే సమావేశంలో వచ్చే అర్జీలకు తగు పరిష్కారం చూసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఈ సీజన్‌లో వచ్చే వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. రక్షిత నీటి పథకల ట్యాంకులను క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేసేలా దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులకు కూలీల శాతాన్ని ఘననీయంగా పెంచాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న నిర్మాణ పనుల్లో భవనాల వద్దకు విద్యార్థులు వెళ్లకుండా సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆర్‌వో ప్లాంట్‌లు సక్రమంగా పనిచేసేలా చూడాలన్నారు. ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, డ్వామా ఏపీవో సుబ్బారావు ఉన్నారు.

## కృత్రిమ గర్భధారణపై రైతుల్లో అవగాహన కల్పించాలి



కోవూరు జూలై 30 ప్రభాతవార్త : మేలుజాతి పశువుల ఉత్పత్తిపై పాడి రైతుల్లో మరింత అవగాహన పెంచేలా పశు సహాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లోని పాశు వైద్యశాలలో మంగళవారం కోవూరు, విడవలూరు మండలాలకు సంబంధించిన పశు సహాయకులకు కృత్రిమ గర్భధారణ ఏవిధంగా చేపట్టాలో అనే అంశంపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర్య నాళికలను పశువుల ఎదలో ఏ విధంగా ప్రయోగించాలో వారికి ఉదాహరణ పూర్వకంగా వివరించారు. ముఖ్యంగా కృత్రిమ గర్భధారణ కారణంగా మేలుజాతి పశు సంపద పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా పాడి రైతులకు ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా పశు సంవర్ధక శాఖ ద్వారా అందిస్తున్న వాటిపై వారిలో అవగాహన కల్పించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సజ్జాద్ అహ్మద్, పశు సహాయకులు ఉన్నారు.

## పిల్లలకు స్పర్శలోని తేడాలను వివరించాలి




**వింజమూరు, జులై30, ప్రభాతవార్త :** అభం, శుభం తెలియని పిల్లలపై కామాంధుల కళ్ళుపడుతున్న నేపథ్యంలో పిల్లలకు అవతలి వ్యక్తి తాకడంలో ఉండే తేడాలను గమనించేలా పిల్లలకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వివరించాలని ఐసిపిఎస్ పిఒ సమత పేర్కొన్నారు. మంగళవారం వింజమూరు ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఒ పద్మజ అధ్యక్షతన జరిగిన భేటి బచావో-భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా ప్రాజెక్ట్ పరిధిలోని 4మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. సిడిపిఒ పద్మజ మాట్లాడుతూ భేటి బచావో-భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా పిడి ఆదేశాలతో ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని , ఈ కార్యక్రమంలో బాల్యవివాహాల గురించి , సఖి 1స్టాప్ సెంటర్ గురించి , గృహహింస చట్టాల గురించి వివరించారు. నేటి సమాజంలో బాలికల పట్ల లైంగిక వేధింపులు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్ గురించి, పిల్లలు ఆడుకునే బొమ్మలను ఉపయోగించి వివరించాలన్నారు. తాకకూడని ప్రదేశాలను టచ్ చేసేందుకు ప్రయత్నం చేస్తే అలాంటివాడు మంచివాడు కాదనే విషయాన్ని తెలియజేయాలన్నారు. మరికొందరు తమ ఇంట్లో తినుబండారాలు ఉన్నాయని ఆశపెట్టి పిల్లలను అపహరించుకుపోతారని , పిల్లలకు చెప్పాలనుకున్న విషయాలను చిన్న చిన్న కథల రూపంలో చెప్పాలన్నారు. చిన్న చిన్న పదాలతో చిన్నారి చిట్టిమెదడు విషయాలను గమనించేలా చెప్పాలన్నారు. నేడు యానిమేషన్ కథలు గుడ్‌టచ్-బ్యాడ్ టచ్ కథలు వచ్చాయని వాటిని కూడా పిల్లలకు చూపాలన్నారు. పిల్లలు బయట జరిగిన విషయాలు తల్లిదండ్రులకు చెప్పుకునేలా ఉండాలన్నారు. ఫోన్ ద్వారా అసభ్యకరమైన సందేశాలు ఎవరైనా పంపితే 7సంవత్సరాల జైలు శిక్ష పడుతుందన్నారు. ప్రతి ఇంట్లో తలితండ్రులు తమ మగపిల్లలకు కూడా కొన్ని జాగ్రత్తలు చెప్పాలన్నారు. నెల్లూరు జిల్లాలో 33శాఖల్లో పనులు చేస్తున్నారని ప్రతి శాఖ ఒక కమిటీని నియమించి విషయాలను ఎప్పటికప్పుడు చేరవేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ రాజేష్‌బాబు, కలిగిరి ఇఒపిఆర్‌డి వెలుగోటి మధు, చాకలికొండ హెల్త్ సూపర్‌వైజర్ వెంకటరెడ్డి, కొండాపురం ఇన్‌చార్జ్ ఎంపిడిఒ నారాయణ, సిజెడబ్ల్యుఎస్ ఎన్‌జిఒ ఐ.శ్రీనివాసరావ్, వెలుగు సిసి మాల్యాద్రి, ఎల్‌సిటిఒ మంజుల, చాకలికొండ ఎంపిఎల్‌హెచ్ మేల్ గురవయ్య, సోషల్ వర్కర్ పావని, సఖి -1 స్టాప్ సెంటర్ శారద, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సుజాత, శ్రీదేవి, విజయలక్ష్మి, హైమావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి




**కావలి, జులై 30 ప్రభాతవార్త** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వృక్షాలుగా పెంచాలని కా వలి రోటరీ క్లబ్ అధ్యక్షురాలు ఎస్.స్వర్ణలత తెలిపారు. కావలి సమీపంలోని రుద్రకోట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రోటరీ క్లబ్, రెడ్‌క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ప్లాంటేషన్, బ్లడ్ గ్రూపింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. పచ్చదనం, పరిశుభ్రత ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఐయంఎ గౌరవ సలహాదారుడు, రెడ్‌క్రాస్ డాక్టర్ బెజవాడ రవికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించి నీడ నిచ్చే వృక్షాలుగా పెంచాలని కోరారు. పర్యావరణానికి పెద్దపీట వేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు బ్లడ్ గ్రూప్‌ను తెలుసుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. రోటరీ క్లబ్ కార్యదర్శి మొగల్ సలీంబేగ్, ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుశీల్‌కుమార్ ప్రియ, రోటరీ క్లబ్ నిర్వాహకులు డాక్టర్ మాధవరెడ్డి, నల్లూరి రవికుమార్, రమేష్‌రెడ్డి, సురేష్, హరినారపరెడ్డి, జనసేన పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయివిటల్, టీం సేవియర్స్ సభ్యులు ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ పొంగళ్లలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి రూరల్, జులై 30 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం రాజు వారిచింతలపాలెంలో మంగళవారం జరిగిన గంగమ్మ పొంగళ్ళ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు, గంగమ్మ ఆలయ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే కావ్య గంగమ్మను దర్శించుకుని కావలి నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా వుండాలని గంగమ్మ తల్లిని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్‌చౌదరి, టిడిపి కావలి రూరల్ మండల అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ, జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు బీద గిరిధర్, పలగాటి శ్రీనివాసులు, బ్రహ్మయ్యస్వామి, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జెబి డిగ్రీ కళాశాలలో అకడమిక్ ఎన్రీచ్మెంట్ ప్రోగ్రాం ప్రారంభం

కావలి రూరల్, జులై 30 ప్రభాతవార్త : కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల నందు మంగళవారం విద్యార్థుల కొరకు స్టూడెంట్ అకడమిక్ ఎన్రీచ్మెంట్ ప్రోగ్రాంను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సెల్ఫ్ ఫైనాన్స్ డైరెక్టర్ ఆర్.మాల్యాద్రి అధ్యక్షత వహించి కళాశాల యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రమణ్యంనాయుడు కళాశాల విద్యార్థుల కోసం తీసుకుంటున్న చర్యలను తెలియజేశారు. అకడమిక్ అడ్వైజర్, మెంటార్‌గా నూతనంగా నియమితులైన డాక్టర్ జె.కృష్ణప్రసాద్‌బాబు స్టూడెంట్ ఎన్రీచ్మెంట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తూ విద్యార్థులకు కేవలం సిలబస్‌ను బోధించడమే కాకుండా వారికి వారాంతపు పరీక్షలు, సెమినార్స్ నిర్వహించడం,వ్యాసరచన పోటీలు మొదలగు అంశాలలో శిక్షణను అందించడమే కాకుండా సందేశాత్మక చిత్రాలను ప్రదర్శించి విద్యార్థులను ఉత్తేజపర్చడం లాంటి కార్యక్రమాలు చేపట్టి తద్వారా విద్యార్థులకు సమర్దవంతమైన జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకులు సహకరించాలని కోరారు. సెల్ఫ్ ఫైనాన్స్ డిప్యూటీ డైరెక్టర్ టి.వి.రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.




## అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తికి కఠిన శిక్ష పడేలా చర్యలు చేపడతాం !



కావలి పట్టణంలోని వెంగ ళరావునగర్‌కు చెందిన మైనర్ బాలికపై అఘాత్యానికి పాల్ప డిన నిందితుడికి చట్టప్రకారం కఠినంగా శిక్ష పడేలా చూ స్తామని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. కావలి డిఎస్పీ వెంకట రమణ, రెండవ పట్టణ సిఐ కె.శ్రీనివాస రావులతో కలిసి మాట్లాడారు. అనంతరం బాధితురాలు నివాసానికి ఎమ్మెల్యే వెళ్లి బాలిక తల్లిదండ్రులను పరామర్శించారు. చిన్నారి తల్లిదండ్రులను, ఇళ్ళ పరిసరాలు ఫోటోలు తీస్తున్న వారిపై ఎమ్మెల్యే కావ్య తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడానికి వచ్చాం, ఫోటోలు తీసి వారిని వీధుల పాలు చేయవద్దని హితవు పలికారు. బాలికకు సత్వర న్యాయం జరిగేలా చూస్తామన్నారు. కుటుంబానికి అండగా వుంటామని తెలిపారు.







## అధికారం పోవడంతో.. వింతగా ప్రవర్తిస్తున్న జగన్



**నెల్లూరు, జులై 30, ప్రభాతవార్త – వైద్యం :** జగన్మోహన్ రెడ్డి అధికారం కోల్పోయేసరికి పిచ్చి పట్టి వింతగా ప్రవర్తిస్తున్నాడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని టిడిపి జిల్లా కేంద్ర కార్యాలయంలో శ్రీనివాసులు రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డిని ఒక మంచి పిచ్చాసుపత్రిలో చేర్పించాలంటూ కుటుంబ సభ్యులను ఆయన కోరారు. నెలూలరులోని ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఖజానాన్ని జగన్మోహన్ రెడ్డి ఖాళీ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వ సహకారంతో చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వం ఏర్పడే ఒరెండో నెల గడవకముందే ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన రెండవ హామీలు సైతం అమలు చేశారని గుర్తు చేశారు. టిడిపి హయాంలో ఎనిమిది లక్షల టిట్కో ఇళ్లను నిర్మిస్తే వాటిని లబ్ధిదారులకు ఇవ్వకుండా వైసిపి ప్రభుత్వం అడ్డు తగిలిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు సిటీలో మంత్రి నారాయణ సహకారంతో 40 వేల ఇల్లు నిర్మించామని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలో ఉండకూడదనే లక్ష్యంతో చంద్రబాబు నాయుడు ఒక్కొక్క ఇల్లు నిర్మించేందుకు ఆలోచనలు చేస్తున్నారని వెల్లడించారు. ఏడాది కాలంలోనే లక్ష పై చిలుకు ఇల్లు నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కులాల మధ్య జగన్ మోహన్ రెడ్డి విజయ సాయి రెడ్డి విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి హయాంలో ఒక్క రెడ్డి కూడా బాగుపడలేదని విమర్శించారు. టిడిపిలోనే రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలకు సరైన గుర్తింపు ప్రాధాన్యత ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి సొంత కుటుంబ సభ్యులే నమ్మే స్థితిలో లేరని భవిష్యత్తులో పార్టీ కూడా ఉండదని ఆయన జోస్యం చెప్పారు. రాష్ట్ర ఖజానాన్ని జగన్మోహన్ రెడ్డి ఊడ్చేసి చేసినప్పటికీ కేంద్రంతో ఉండే సత్సంబంధాల కారణంగా చంద్రబాబు అద్భుతమైన పాలన అందిస్తున్నారని కోటంరెడ్డి కితాబ్ ఇచ్చారు. చంద్రబాబు సామర్థ్యం, పరిపాలన దక్షిత చూసిన పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారని అన్నారు. 2019 ఎన్నికల సమయంలో 12 అంకణాలు స్థలం ఇస్తానని చెప్పిన అనిల్ కుమార్ యాదవ్ ప్రస్తుత అడ్రస్ లేకుండా పోయారని మండిపడ్డారు. సామాన్య మధ్య తరగతి కుటుంబాలతో పాటు జర్నలిస్టులకు సైతం ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు చంద్రబాబు నాయుడు సముకత వ్యక్తం చేస్తున్నారని వివరించారు. ఈ మీడియా సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్, కువ్వారపు బాలాజీ, అంచూరు శ్రీనివాసులు నాయుడు మోహిద్దీన్, పెంచల చౌదరి, నాగేంద్ర పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని సత్కరించిన మహిళా టీచర్స్ అసోసియేషన్ నాయకులు



**నెల్లూరు,జులై30 ప్రభాతవార్త-విద్య :** మంగళవారం మహిళా టీచర్స్ అసోసియేషన్ నాయకులు పద్మజా,విటపు రాధారాణి, సుధావాణి, ఉస్నారాలు తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధం రెడ్డిని వారి వారి కార్యాలయాల్లో మర్యాదపూర్వ కంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళాసంఘంనేతలు నాయకులను పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రదానోపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు నాయకులు దృష్టికి తీసుకువెళారు. అలాగే వాటి సాదనకు పాటుపడాలని కోరారు. ఈ కార ్యక్రమంలో అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోనుపల్లిలో ఉరేసుకోని వివాహిత మృతి

**గోనుపల్లి(రాపూరు),జులై30ప్రభాతవార్త** మండలంలోని గోనుపల్లి ఎస్సీ కాలనీకి చెందిన బల్లి కవి త (30),అనే వివాహిత మంగళవారం సాయంత్రం ఉరేసుకోనిమృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతురాలు కవిత ఇటీవలే కువైట్ నుండి వచ్చినట్లు తెలిపారు.అయితే ఆమె మృతికి కారణలు ఎమిటి అన్న విషయాలు తెలియాల్సి వుంది. ఈ విషయమై రాపూరు ఎస్ఐమాల్యాద్రిని వివరణ కోరగా మహిళ మృతి చెందినదన్న సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకోని మృతదేహాన్నిపోస్టుమార్టం నిమిత్తం రాపూరు తరలించామని, మృతికి సంబందించిన కారణాలు తెలియాల్సి వుందని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి 5 లక్షల చెక్కు అందించిన రూరల్ ఎమ్మెల్యే

### ఎంత చేసిన ఆ కుటుంబానికి తక్కువే ...మానవ తప్పిదం అయితే సహించేదే లేదు
### కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం



**నెల్లూరు రూరల్, జులై 30, ప్రభాత వార్త :** ఇటీవల కేఎన్ఆర్ ప్రైమరీ స్కూల్లో ప్రమాదవశాత్తు మృతి చెందిన విద్యార్థి గురు మహేష్ నివాసానికి వెళ్లి ప్రభుత్వం తరపున 5 లక్షల రూ పాయిలు పరిహారాన్ని అందించారు. మంగళవారం బివి నగర్‌లో అపార్ట్మెంట్‌లో వాచ్మెన్‌గా పనిచేస్తూ నివాసం ఉంటున్న మృతుడి కుటుంబ సభ్యులను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నెల్లూరు నగర కమిషనర్ సూర్యతేజ వెళ్లి ప్రభుత్వం అందించిన ఐదు లక్షల రూపాయిల చెక్కులు వారికి అందించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఎంత తీసిన ఆ కుటుంబానికి తక్కువేనని ఆయన అన్నారు. సంఘటన జరిగిన వెంటనే జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి స్పందించి నారా లోకేష్‌తో మాట్లాడి ప్రభుత్వం తరపున ఐదు లక్షల రూపాయిలు ప్రకటించారని ఆయన తెలిపారు. మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి నెల్లూరులో ఇల్లు స్థలం ఇప్పించే బాధ్యత కూడా తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇలాంటి ఘటనలు అత్యంత బాధాకరం. జరిగిన సంఘటన పై జిల్లా కలెక్టర్ స్పందించి ఒక కమిటీ వేయడం జరిగిందని విచారణ జరిపి మానవ తప్పిదము అయితే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటన మా అందరికీ ఓ గుణపాఠం ప్రభుత్వ పాఠశాలలో మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామన్నారు.

## పోలీస్, విద్యుత్ శాఖ అధికారులకు సన్మానం



**ఆత్మకూరు, జులై30,ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంలో ఈనెల 21న జరిగిన శ్రీహనుమాన్ శోభాయాత్ర హనుమాన్ భక్తబృందం ఆధ్వర్యంలో ఎంతో అంగరంగ వైభవంగా జరిగింది. హనుమాన్ శోభాయాత్రలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆత్మకూరు డియస్పీ కోటారెడ్డి ఆధ్వర్యంలో గట్టి బందో బస్తు నిర్వహించి కార్యక్రమాన్ని విజయ వంతం చేశారని, అలాగే విద్యుత్ శాఖ ఎఇ బి.జనార్ధన్, ఎడిఇ సురేష్ ఆధ్వర్యంలో విద్యుత్ సమస్య తలెత్తకుండా విజయవంతం చేసిన అధికారులను హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో డియస్పీకోటారెడ్డి, ఎస్ఐ ముత్యాలరావ్, విద్యుత్ ఇఇ బి.జనార్ధన్ , ఎడిఇ సురేష్‌లను శాలువాలతో సత్కరించారు.

## వైభవంగా పల్లకి సేవ



కోవూరు జులై 30 ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవ స్థానంలో మంగళవారం ప్రాత:కాలమునే స్వా మివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలు సాంప్ర దాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అ నంతరం నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేప ట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## కిల్కారి సేవలపై అవగాహన




**నెల్లూరు, జులై 30, ప్రభాతవార్త – వైద్యం :** జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ మల్లీ పెంచలయ్య ఆధ్వర్యంలో నగరంలోని సంతపేటలో ఉన్న డిఎంహెచ్ఓ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన కిల్కారి మొబైల్ సేవలపై పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న ఆశ నోడల్ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ మాతా శిశు మరణాల నియంత్రణ, వాయిస్ కాల్స్ సేవలతో మాతాశిశువుకు భద్రత, గట్టబోలు, బాలింతలు శిశువుల ఆరోగ్యంపై భారత ప్రభుత్వం ప్రత్యేకమైన కిల్కారి సేవలపై దృష్టి సారించిందన్నారు. గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన ఆహారనియమాలు, వైద్య పరీక్షలు తదితర అంశాలపై అప్రమత్తం చేసేందుకు కిల్కారి పేరిట వాయిస్ చికిత్స అందించుటకు ప్రభుత్వం రూపకల్పన చేసింది. గర్భవతిగా వున్నప్పుడు స్థానిక ఎఎన్ఎం దగ్గర గర్భాన వివరాలు నమోదుచేయించుకొనేటప్పుడు ఇచ్చిన మొబైల్ నెంబరుకు కిల్కారీ వాయిస్ కాల్స్ వస్తాయి. గర్భవతులు ఎన్నో సందేహాలను నివృత్తి చేసే విధంగా ఈ వాయిస్ కాల్స్ సందేశం ఉంటుంది. మహిళ గర్భం ధరించిన నాల్గవ నెల నుంచి పాలిచ్చే తల్లుల వరకు, బిడ్డకు ఏడాది వయస్సు వచ్చే వరకు 72 సార్లు వాయిస్ సందేశాలు వచ్చేలా కిల్కారీ కార్యక్రమాన్ని డిజైన్ చేసారు. ఈ కాల్ సమయ 1 నిమిషం 30 సెకండ్లు. ప్రతి గర్భవతి పూర్తిగా వినడానికి ప్రయత్నించాలి. ఆర్‌సిహెచ్ పోర్టర్ నందు నమోదు కాబడిన ప్రతి గర్భవతికి 01244451660 నెంబరు నుంచి వాయిస్ కాల్ వస్తుంది. ఒక వేళ ఫోన్ ఎత్తడం మిస్సయితే ఐవిఆర్ సిస్టమ్ ఆటోమేటిక్‌గా ఒకేరోజు 3 సార్లు ఫోన్ కాల్ వచ్చేలా చేస్తుంది. ఆశా కార్యకర్తల విజ్ఞానాన్ని బలోపేతం చేయుటద్వారా మెరుగైనీ మాతాశిశు ఆరోగ్య సంరక్షణ సేవలు ప్రతి గర్భవతికి అవగాహన కల్పించే దిశగా కృషి చేయాల్సి వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డి రవీంద్ర, నేషనల్ జర్ ది కన్సల్టెంట్ లంకపల్లి రాజు, రాష్ట్ర సారాం మేనేజర్, డా. ఎ. ఉమామహేశ్వరి, డిఐఓ శ్రద్ధర్తి, కెఎంఎ ప్రోగ్రాం ఆఫీసర్, బి. శ్రీనివాసరావు, తోక నగరవనం బి. రమేష్, మంజిరి డిఎహెచ్ఎన్ఓ సునీత, డిఈఓ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేసిన సోమిరెడ్డి



**పొదలకూరు, జులై 30, ప్రభాతవార్త :** పొదలకూరులోని ఆర్ అండ్ బి విశ్రాంతి మందిరంలో ఇంటర్ విద్యార్థులకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మంగళవారం పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల నుండి పుస్తకాలను పంపిణీ చేయలేదని నేడు విద్యా శాఖ మంత్రి లోకేష్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో మంత్రులు గానీ ముఖ్యమంత్రి గానీ శాఖల వారిగా సమీక్షలు నిర్వహించకుండా కమిషన్లు ఏ విధంగా వస్తాయో చూసుకున్నారని చివరికి ఏమైందని అన్నారు. అనంతరం సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పట్టణంలోని మారు తీ నగర్‌లో ఉన్న ఆంజనేయస్వామి గుడిని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు తలచూరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షులు మల్లికార్జున నాయుడు, ఎస్‌కె జమీర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో పలువురు ఎస్ఐల బదిలీ

**నెల్లూరు క్రైం, జులై 30, ప్రభాతవార్త :** జిల్లాలో విఆర్‌లో ఉన్న పలువురు ఎస్ఐలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పి జి. కృష్ణకాంత్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. బి. వెంకటేశ్వర్లు డిసిఆర్‌పి, సయ్యద్ అబ్దుల్ రహీం, వెంకటాద్రి నాయుడులను సిసిఎస్‌కు బదిలీ చేశారు. అలాగే వి. తిరుపాలయ్య డిటిసి, వి. సుబ్రమణ్యం నెల్లూరు చిన్న బజార్, కె ఎడ్వర్డ్‌లను కందుకూరు టౌన్, కావలి రూరల్‌కు బదిలీ చేశారు. అదే విధంగా ఎల్. రాములు వలేటివారిపాలెం, మాల్యాద్రి నెల్లూరు సౌత్ ట్రాఫిక్, వి. వెంకటేశ్వర్లు, కావలి రెండో పట్టణ స్టేషన్, టి. వెంకటేశ్వర్లు స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐలుగా బదిలీ చేశారు.

# జాతీయ నాయకుల స్ఫూర్తి అవసరం



**బుచ్చి జులై 30 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం విద్యా పథకాలకు మహానుభావుల పేర్లను పెట్టడం ద్వారా విద్యార్ధులకు వారి గురించి అవగాహన కలుగుతుందని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మన రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారాలోకేష్‌కి శ్రీగోపాల కృష్ణయ్య స్కూల్ కరస్పాండెంట్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం శ్రీగోపాలకృష్ణయ్యస్కూల్‌లో జాతీయ నాయకులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణను, డాక్టర్ అబ్దుల్‌కలాం, ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేర్లను విద్యాపథకాలకు పెట్టగా విద్యార్ధులకు వారి గురించి తెలియజేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిఫల్ సురేఖ, కుమారి గిరిజ, ఆమని, అనిత, విజయలక్ష్మి, వెంకటలక్ష్మి, విద్యార్ధులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అతి తక్కువ వేతనం పొందుతున్న గ్రామ రెవెన్యూ సహాయకులు

**నెల్లూరు అర్బన్, జులై 30, ప్రభాతవార్త :** అనేక సంవత్సరాలుగా గ్రామ రెవెన్యూ సహాయకులు నెలకు కేవలం రూ. 1700లుగా గౌరవ వేతనం పొందుతుండగా, 2011లో రూ. 300లకు పెంచగా, తిరిగి నాలుగు సంవత్సరాలకే అనగా 2014లో 6500కు పెంచారు. వెంటనే మరో నాలుగు సంవత్సరాలకు అనగా 2018లో గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రూ. 10500 లకు పెంచారు. కానీ గత ఆరు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా జీతాలు పెంచకుండా గత ప్రభుత్వం గ్రామ రెవెన్యూ సహాయకులకు తీవ్ర అన్యాయం చేసింది ఇక్కడ ప్రధానంగా చెప్పాల్సిన విషయం ఏమిటంటే రెవెన్యూ శాఖలోనే, కేవలం నెలకు 15 రోజుల పాటు రేషన్ షాప్‌లకు బియ్యం పంపిణీ చేస్తున్న వాహన ఆపరేటర్లకు ఎండియు చెల్లించే జీతం 21000 కన్నా అతి తక్కువ వేతనాన్ని 24 గంటలు పనిచేసే గ్రామ రెవెన్యూ సహాయకులు పొందుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో అనేక సార్లు ఈ విషయాన్ని అనేక సందర్భాల్లో చెప్పినప్పటికీ గ్రామ రెవెన్యూ సహాయకులకు ఎలాంటి సహాయం జరుగకపోగా 2018 నుండి 2021 వరకు చెల్లించిన కరువు భత్యాన్ని వారి జీతాల నుండి సుమారు 13.44 కోట్లు రికవరీ చేయడం దారుణం. కరువు భత్యంను రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఏపిజే ఏసి పక్షాన చేసిన 92 రోజుల ఉద్యమంలో ప్రాధాన్య అంశంగా తీసుకోవడమైంది. ఉద్యమ ఫలితంగా 2024వ సంవత్సరం ఫిబ్రవరిలో గత ప్రభుత్వం గ్రామ రెవెన్యూ సహాయకులు కరువు భత్యాన్ని పునరుద్ధరిస్తూ రూ. 500 మంజూరు చేస్తూ వేతనంతో పాటు చెల్లిస్తున్నారు. 2018 నుండి 2021వరకు చెల్లించిన కరుపు భత్యాన్ని రికవరీ చేసినందున చాలిచాలని జీతంతో బ్రతుకుతున్న చిరుద్యోగులైన గ్రామ రెవెన్యూ సహాయకులకు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించి, వారందరినీ ఆదుకోవాలని కోరుతూ రెవెన్యూ శాఖకి ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ పక్షాన వినతి పత్రం సమర్పించడమైంది. అదే విధంగా రెవెన్యూ శాఖలో గ్రామ స్థాయి వ్యవస్థలో ఏళ్ల తరబడి కీలకంగా ఇరవై నాలుగు గంటలు విధులు నిర్వహిస్తూ ఉన్నత విద్యావంతులుగా ఉండి పదోన్నతులు పొందడానికి అర్హతలున్నప్పటికీ సరైన కోటా లేనందున చాలా మంది ఏళ్ల తరబడి విఆర్ఏ లాగాఏ మిగిలిపోతున్నారు. అందువల్ల ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రస్తుతం ఉన్న కోటా పెంచి, నైట్ వాచ్మెన్, ఆఫీసు సబార్డినేటు, గ్రామ రెవెన్యూ అధికారి గ్రేడ్ 2 పోస్టులలో సీనియారిటీ ప్రాతిపదికన పదోన్నతులు సమర్పించడమైం దన్నారు. అలాగే అనారోగ్యం దృష్ట్యా పనిచేయలేక పోతున్న గ్రామ రెవెన్యూ సహాయకులు స్థానాన్ని ఏళ్ల తరబడి పనిచేస్తున్న వాళ్ళ వారసులను అనగా నామినీ గ్రామ రెవెన్యూ సహాయకులను గ్రామ రెవెన్యూ సహాయకులుగా నియమించి అనేక సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురి కాబడిన వారి కుటుంబాలనఉ ఆదుకోవాలని కోరుతూ రెవెన్యూ శాఖకి ఏపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ పక్షాన వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రంలోని వేలాది మంది గ్రామ రెవెన్యూ సహాయకులు గత ఆరు సంవత్సరాలుగా తీవ్రంగా నష్టపోయారని వారందరూ నూతన ప్రభుత్వంపై పూర్తి నమ్మకంతో ఉన్నారని రపభుత్వం వీరి సమస్యలు వీలైనంద త్వరగా పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. సానుకూలంగా స్పందిన రెవెన్యూ శాఖ మంత్రి



అనగాని సత్యప్రసాద్, ఏపి ఆర్ఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లుకి, గ్రామ రెవెన్యూ సహాయకుల రాష్ట్ర అధ్యక్షులు గరికిపాటి బ్రహ్మయ్యకి ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా శాఖ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

# ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి




**కావలి రూరల్, జులై 30 ప్రభాతవార్త :** ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని లీగల్ ఎయిడెడ్ మెంబర్, న్యాయవాది ఐ.సాయిప్రసాద్ తెలిపారు. కావలి మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో కావలి మున్సిపాల్టీ పరిధిలోని అడవిరాజుపాళెం బైపాస్ రోడ్డు కూడలి నందు మంగళవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిప్రసాద్ మాట్లాడుతూ హెల్మెట్ వాడక పక్షోత్సవాలలో భాగంగా హెల్మెట్ వాడకంపై ద్విచక్రవాహనదారులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. హెల్మెట్ వాడకం వల్ల ప్రాణరక్షణ, తలకు గాయాలు వంటి వాటి నుండి తప్పించుకోవచ్చుని తెలిపారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించకపోతే జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చంద్రశేఖర్‌రెడ్డి, సాయిక్రిష్ణ, లోక్‌అదాలత్ సభ్యుడు యం.మాలకొం డారెడ్డి, బైక్ రైడర్స్ పాల్గొన్నారు.

# భవన నిర్మాణాల పెండింగ్ దరఖాస్తులపై మంత్రి స్పెషల్ డ్రైవ్

**నెల్లూరు , జులై 30, ప్రభాతవార్త - వైద్యం :** నెల్లూరులో పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణాల దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. ఇందుకోసం ఆగస్టు 1న గురువారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు మంత్రి చెప్పారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో రాష్ట్ర పట్టణ ప్రణాళికా విభాగం డైరెక్టర్ విద్యుల్లత, ఇతర అధికారులతో పాటు తాను స్వయంగా పాల్గొంటున్నట్లు తెలియజేశారు. ప్రాధానంగా పెండింగ్ భవన నిర్మాణాల దరఖాస్తుదారులు విచ్చేసి స్పెషల్ డ్రైవ్‌లో తమ దరఖాస్తులో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని మంత్రి నారాయణ సూచించారు.

# ఆటోను ఢీకొట్టిన లారీ... ముగ్గురికి గాయాలు

**కావలి రూరల్, జులై 30 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం వెంకటేశ్వరపురం వెళ్తున్న ఆటోను జువ్వలదిన్నె నుండి వస్తున్న లారీ అతివేగంగా ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్‌తో సహా ఇద్దరికి తీవ్ర రక్త గాయాలయ్యాయి. కావలి రూరల్ సిఐ కె.శ్రీనివాసరావు గౌడ్ తెలిపిన వివరాలు ఇలావున్నాయి. కావలి పట్టణం హరిజనవాడకు చెందిన చిరుతోటి జగన్ తన ఆటోలో తుమ్మలపెంట బస్టాండ్ నుండి ప్రయాణికులను ఎక్కించుకునిపోతున్నాడు. వెంకటేశ్వరపురం వద్ద జువ్వలదిన్నె నుండి వస్తున్న లారీ ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ చిరుతోటి జగన్, ప్రళయకావేరి రమణయ్య, ప్రళయకావేరి సోమేసుకు బలమైన రక్తగాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కె.శ్రీనివాసరావు గౌడ్ తెలిపారు.

# పోదలకూరు నుండి తిరుపతికి ఆర్టీసి బస్సు సర్వీసు

**రాపూరు, జూలై 30 ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపతికి వెళ్లేందుకు పోదలకూరు నుండి తిరుపతికి నూతన బస్సు సర్వీసును ప్రారంభిస్తున్నట్లు రాపూరు ఆర్టీసి డిపో మేనేజర్ అనీల్ కుమార్ మంగళవారం తెలిపారు. ప్రజల నుండి వచ్చిన అభ్యర్ధనల మేరకు ప్రయాణికుల సౌకార్యర్ధం అగష్టు 1వ తేది నుండి ఈ బస్సు సర్వీసు ఏర్పాటు చేసామన్నారు. ఈ సర్వీసు పోదలకూరులో ఉదయం 7.30 కి బయలుదేరి రాపూరు, వెంకటగిరి మీదుగా తిరుపతికి వెలుతుందన్నారు. సాయంత్రం 5.30కి తిరుపతి నుండి రాపూరుకు వస్తుందని ఆయన తెలిపారు. తిరుపతి వెళ్లే ప్రయాణికులు ఈ సర్వీసును వినియోగించుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

